క్లుప్తంగా

గల్ఫ్ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



జక్రాన్‌పల్లి: పడకల్ గ్రామానికి చెందిన యాటకర్ల శ్రీనివాస్ ఇటీవల గల్ఫ్ దేశంలో గుండెపోటుతో మరణించాడు. దీంతో వారి కుటుంబ సభ్యులకు గల్ఫ్ బ్రదర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. ఒక లక్ష 23 వేల 673లను ఆర్థిక సహాయంగా అందజేశారు. గల్ఫ్‌లో ఉన్న అసోసియేషన్ సభ్యులు తలా కొంత మొత్తాన్ని జమ చేసి వారి కుటుంబానికి బాసటగా నిలిచారు. అసోసియేషన్ అధ్యక్షుడు బోన్ల కృష్ణ, శ్రీకాంత్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

నిధులు మంజూరు చేయండి



ఇందల్వాయి: తిర్మన్‌పల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం వద్ద ప్రజలకు ఉపయోగపడేలా కమ్యూనిటీ హాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని తిర్మన్‌పల్లి గ్రామస్తులు ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌కు హైదరాబాద్‌లో బుధవారం వినతి పత్రం అందించారు. ఎంపీటీసీ చింత దాసు, భీరీష్ శెట్టి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

మైనార్టీ యువత న్యాక్‌ను సద్వినియోగం చేసుకోవాలి



ఖలీల్‌వాడి: మైనార్టీ యువత న్యాక్‌ను సద్వినియోగం చేసుకోవాలని మాజీ కౌన్సిలర్, మైనార్టీ నేత సయ్యద్ కైసర్ తెలిపారు. బుధవారం నగరంలోని ఐటీఐ కళాశాలలో యువతకు ఉద్యోగ ఆర్థిక నైపుణ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సయ్యద్ కై సర్ మాట్లాడుతూ.. కన్‌స్ట్రక్షన్ సూపర్‌వైజర్ ట్రెనింగ్‌తో ఉపాధి అవకాశాలు మల్టీనేషనల్ కంపెనీలో ఉంటాయన్నారు. యువత చెడు వ్యవసనాలకు బానిసలు కాకుండా ఉండాలంటే ఎడ్యుకేషన్ ముఖ్యమన్నారు. న్యాక్ నిర్వహించే తరగతులకు హాజరుకావాలన్నారు. ఈడీ ప్రభాకర్, ఇన్‌స్ట్రక్టర్ సరోజ పాల్గొన్నారు.

'కంటి' శిబిరం ప్రారంభం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): కంజర్‌లో కంటివెలుగు శిబిరాన్ని ఎంపీటీసీ శ్రావణ్‌తో కలిసి సర్పంచ్ భరత్‌కుమార్ బుధవారం ప్రారంభించారు.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. 18 ఏళ్ల పైబడిన వారందరూ శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరం ఈనెల 17వరకుకొనసాగుతుందని తెలిపారు.

రైల్వే స్టేషన్‌లోకి చేరిన వర్షపు నీరు



ఖలీల్ వాడి: బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి నగరంలోని రైల్వే స్టేషన్ ఆవరణ జలమయమైంది. రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. వర్షపు నీరు టిక్కెట్ కౌంటర్ వరకు వచ్చినట్లు ప్రయాణికులు తెలిపారు. అలాగే వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ఖలీల్‌వాడి: గీత కార్మికులకు రూ.5 లక్షల బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నగరంలోని న్యాల్‌కల్ రోడ్డులోని కల్లుడిపో -1 ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి గీత కార్మికులు, గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు బుధవారం పాలాభిషేకం చేశారు. పట్టణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సాగర్ గౌడ్, చెరుకు లక్ష్మణ్ పాల్గొన్నారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ జిల్లా గౌడ సంఘం సభ్యులు బుధవారం నగరంలోని సంఘం కార్యాలయంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ల చిత్రపటాలకు గౌడ సంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. సత్యనారాయణ గౌడ్, సాగర్ గౌడ్, బండి సాయాగౌడ్, శేఖర్ గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఇళ్ల నమోదు

- ట్యాక్స్ ఎగ్గొట్టే వారిని గుర్తించనున్న మున్సిపల్ సిబ్బంది
- 10 రోజుల పాటు 8 టీమ్‌లతో ప్రత్యేకంగా నగరంలో సర్వే
- నేటి నుంచి మరూ
- నాలుగింతల ట్యాక్స్ వసూలు చేస్తామంటున్న అధికారులు



సర్వే చేస్తున్న మున్సిపల్ సిబ్బంది(ఫైల్)

నిజామాబాద్‌నాగారం: అక్రమంగా ఇళ్లు నిర్మించుకొని ఏళ్ల తరబడి ట్యాక్స్ ఎగ్గొట్టేవారు కొందరు.. రెసిడెన్షియల్ అనుమతి తీసుకొని కమర్షియల్‌గా వాడుకుంటున్న వారు మరికొందరు.. మొదట గ్రౌండ్ ఫ్లోర్‌కు అనుమతి తీసుకొని రెండు, మూడు ఫ్లోర్లు కట్టుకున్న వారు కొందరు.. వీరందరికి చెక్ పెట్టడానికి మున్సిపల్ రెవెన్యూ అధికారులు ప్రత్యేకంగా సర్వే చేపట్టనున్నారు. నేటి నుంచి 8 టీమ్‌లతో 10 రోజుల పాటు సర్వే చేయనున్నారు.

అధికారికంగా 97 వేల నివాసాలు..

నిజామాబాద్ నగరంలో 60వ డివిజన్లు ఉండగా.. 3.99 లక్షల జనాభా ఉంది. అధికారికంగా 97వేల నివాసాలున్నాయి. అలాగే వ్యాపార సముదాయాలు 3 వేల వరకు ఉన్నాయి. ప్రతి ఏడాది రూ.38 కోట్ల వరకు ట్యాక్స్ వసూలవుతోంది. నగరంలో అక్రమంగా ఇళ్లు నిర్మించిన వారు చాలా మంది ఉన్నారు. మున్సిపల్‌కు మరింత ఆదాయాన్ని సమకూర్చడానికి రెవెన్యూశాఖ ప్రత్యేక చొరవ తీసుకుంది. నగరంలో అక్రమమైన ఇళ్లను సక్రమం చేయడంతో పాటు, ట్యాక్స్ ఎగ్గొడుతున్న వారితో ముక్కుపిండి వసూలు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ నెల 4 నుంచి 10 రోజుల పాటు నగరంలోని 60 డివిజన్‌లల్లో ప్రత్యేకంగా సర్వే చేయనున్నారు. ఇప్పటికే ఇళ్ల వివరాలు మున్సిపల్ రెవెన్యూ అధికారుల వద్ద ఉన్నాయి. రెసిడెన్షియల్ అనుమతితో కమర్షియల్‌గా వాడుతున్న, అనుమతి లేకుండా ట్యాక్స్ ఎగ్గొడుతున్నా, అనుమతి లేకుండా రెండు, మూడు ఫ్లోర్లు నిర్మించుకున్న వారి వద్ద నుంచి ట్యాక్స్ వసూలు చేయడానికి పూర్తి వివరాలు సేకరించనున్నారు. ఏళ్ల తరబడిగా ట్యాక్స్ ఎగ్గొడుతున్న వారి నుంచి నాలుగింతల జరిమానాలు వేసి మరీ వసూళ్లు చేయడానికి శ్రీకారం చుట్టారు.

మరింత ఆదాయం వస్తుంది

నగరంలో ప్రత్యేకంగా సర్వే చేపడుతున్నాం. రెసిడెన్షియల్‌గా అనుమతి తీసుకొని కమర్షియల్‌గా వాడితే ట్యాక్స్ రెట్టింపు వసూళ్లు చేస్తాం. నిబంధనల ప్రకారం అందరు మున్సిపల్ ట్యాక్స్ కట్టాలి. కట్టకుండా ఎగ్గొడితే నాలుగింతలు వసూళ్లు చేయడం జరుగుతుంది. మున్సిపల్ నిబంధనలు పాటించాల్సిందే లేకుంటే జరిమానాలు తప్పవు. మా సర్వే టీమ్ పూర్తిగా సర్వే చేసి వివరాలు నమోదు చేస్తారు.

– నరేందర్, మున్సిపల్ ఆర్ఐ

రైతులకు న్యాయం జరిగేలా చూస్తా



పొలాలను పరిశీలిస్తున్న బాజిరెడ్డి జగన్

సిరికొండ: అకాల వర్షాలతో నష్ట పోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ అన్నారు. రావుట్ల గ్రామంలో వడగండ్ల వానకు వడ్లు రాలిన పొలాలను, తడిచిన ధాన్యాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. నియోజకవర్గంలో జరిగిన పంట నష్టం గురించి ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఎకరానికి రూ.10 వేల నష్ట పరిహారం మంజూరు చేయిస్తామని రైతులకు భరోసా ఇచ్చారు.

అలరించిన మ్యాజిక్ షో



మ్యాజిక్ షో చేస్తున్న ఇంద్రజాలికుడు రంగనాథ్

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని బాల్‌భవన్‌లో బాలబాలికలకు వేసవి శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం ప్రముఖ ఇంద్రజాలికుడు రంగనాథ్ ఇచ్చిన ప్రదర్శన అబ్బుర పరచింది. దాదాపు గంటన్నరపాటు సాగిన ప్రదర్శన చప్పట్లు, అరుపులు కేరింతలతో బాలభవన్ మారుమోగి పోయింది. అనంతరం రంగనాథ్ మాట్లాడుతూ.. ఈ మ్యాజిక్‌లో మాయలు మంత్రాలు లేవని పిల్లలకు దీనిపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. బాలభవన్ సూపరింటెండెంట్ విఠల్ ప్రభాకర్ మాట్లాడుతూ.. పిల్లలలో సృజనాత్మకతకు పదును పెట్టేందుకు బాలభవన్‌లో వివిధ అంశాలలో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. శిక్షకులు వెంకట లక్ష్మీ, పుష్పలత, అర్చన, కల్పన పాల్గొన్నారు.

సోలార్ డ్రైయింగ్ సిస్టమ్ ప్రారంభం



మహిళలకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఇందల్వాయి: గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి కల్పించడమే కాకుండా సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రవి కిరణ్ ప్రాజెక్ట్ సంస్థ వారు గన్నారం గ్రామంలో జాతీయ రహదారి పక్కన సోలార్ డ్రైయింగ్ పద్ధతిలో కూరగాయాలను ఆరబెట్టి ఎగుమతి చేసే ఫ్యాక్టరీని బుధవారం ప్రారంభించినట్లు సర్పంచ్ కుంట మోహన రెడ్డి తెలిపారు. ఈ పద్ధతిలో అన్ని రకాల కూరగాయలను సోలార్, పాలీహౌజ్ విధానంలో ఆరబెట్టి డ్రైఫ్రూట్స్‌గా, పొడర్లుగా మార్చి మార్కెటింగ్ చేయనున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ప్రజాపంథా నేత రాజేందర్ వర్ధంతి



సిరికొండ: మండల కేంద్రంలోని సీపీఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకుడు ములుగు రాజేందర్ రెండో వర్ధంతిని బుధవారం నిర్వహించారు. రాజేందర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు సాయారెడ్డి, లింబాద్రి, పండరి, అనీస్, మనోజ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చక్రధర్‌నగర్ తండాలో కంటి వెలుగు శిబిరం



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం చక్రధర్‌నగర్ తండాలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ హరినాయక్ ప్రారంభించారు. కంటి సమస్యలున్న ప్రతిఒక్కరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మీసాల మధుకర్ రావు, గుండారం సొసైటీ చైర్మన్ దాసరి శ్రీధర్, పార్టీ నాయకులు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కేశాపూర్ తొలి సర్పంచ్ మృతి

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం కేశాపూర్ గ్రామ తొలి సర్పంచ్ ఎంపీ ఒడ్డెన్న మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. కేశాపూర్ గ్రామ పంచాయతీగా ఏర్పడిన అనంతరం ఒడ్డెన్న తొలి సర్పంచ్‌గా ఎన్నికై అయిదు సంవత్సరాల పాటు సర్పంచ్‌గా పనిచేశారు. మంగళవారం రాత్రి బాత్‌రూంకు వెళ్లి అందులోనే అకస్మాత్తుగా పడిపోయారు. కుటుంబ సభ్యులు ఈయనను నిజామాబాద్ ఆసుపత్రికి తీసుకురాగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలుపటంతో తిరిగి ఇంటికి తీసుకెళ్లారు. బుధవారం ఒడ్డెన్న అంత్యక్రియలు పూర్తిచేశారు.

కోల్‌కత్తాకు తరలిన ప్రజాపంథా నాయకులు



సిరికొండ: పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కోల్‌కత్తాలో జరిగే సెమినార్‌కు జిల్లాకు చెందిన సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు బుధవారం తరలివెళ్లారు. కలకత్తాలో ఈ నెల 5న నిర్వహిస్తున్న కమ్యూనిస్టు మేనిఫెస్టో భారత కమ్యూనిస్టు ఉద్యమం-నేటి ప్రాధాన్యత అనే అంశంపై ఆల్ ఇండియా సెమినార్‌కు వారు వెళ్లారు.

సమాచారం..

నేడు దత్త నిర్మలాశ్రమాలయంలో నరసింహ జయంతి

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం శివారులోని దత్త నిర్మలాశ్రమాలయంలో గురువారం నరసింహ జయంతి నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు సాంబయ్య శాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

లక్ష్మీనర్సింహస్వామి జన్మదిన ఉత్సవాలు

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి ఖిల్లా గ్రామంలో ప్రసిద్ధి చెందిన లక్ష్మీ నర్సింహస్వామి జన్మదిన ఉత్సవాలను గురువారం నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త వడియాల్ రవికుమార్ జోషి బుధవారం తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా స్వామి వారికి అభిషేకాలు, మంగళహారతులు, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

సిరికొండ: మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ గఫార్‌మియా బుధవారం తెలిపారు. 18 గ్రామాలకు చెందిన 115 మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరైనట్లు ఆయన చెప్పారు.

విషాహారం తిన్న ఆవులకు చికిత్స



ఖలీల్‌వాడి: నగరంలోని దుబ్బ ప్రాంతంలో విష ఆహారం తిని ఐదు ఆవులు కదల్లేని స్థితిలో ఉండడంతో గోసంరక్షకులు బుధవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఐదు ఆవులకు వెటర్నరీ వైద్యులు చికిత్స చేయడంతో ఆవులు కోలుకున్నాయి. ధాత్రిక రమేష్ తదితరులున్నారు.

వంటావార్పుతో జేపీఎస్‌ల నిరసన



మోపాల్(నిజామాబాద్‌రూరల్): న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు(జేపీఎస్) చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం శిబిరం వద్ద వంటావార్పుతో నిరసన చేపట్టారు. అంతకుముందు జీవో నెంబర్-26 ప్రతులను ప్రదర్శించారు. సమ్మె ఆరో రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు హనుమ రాజు మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. జేపీఎస్‌లు మల్లేష్, చైతన్య, నవీన్‌కుమార్, పద్మజ, శ్యాం, ధీరజ్ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



బోర్గాంలో పంటలను పరిశీలిస్తున్న నేతలు

ఖలీల్‌వాడి: అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు కేంద్ర ప్రభుత్వం రూ.20 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేలు ఇచ్చి ఆదుకోవాలని పీడీఎస్‌యూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు దేశెట్టి సాయిరెడ్డిలు డిమాండ్ చేశారు. గురువారం పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో బోర్గం(కె) గ్రామంలో వర్షానికి నేలకొరిగిన వరి పొలాలను పరిశీలించిన మాట్లాడారు. ప్రభుత్వం తరుగు దోపిడీని అరికట్టాలని కోరారు. నాయకులు గంగాధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలి



మాట్లాడుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: బడుగు, బలహీనవర్గాల కోసం పరితపించిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని, పేదల జీవితంలో వెలుగులు నింపాలనేది బీజేపీ లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం మిర్చి కంపౌండ్‌లోగల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాల్లో బీజేపీ కార్యకర్తలు ముందుంటారని పేర్కొన్నారు. ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో కొన్ని రోజులుగా సేవా పక్షంలో భాగంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్, ప్రధానకార్యదర్శి సందీప్, అసెంబ్లీ కన్వీనర్ పంచరెడ్డి లింగం, నాయకులు, కార్పొరేటర్లు లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, రోషన్, వినోద్‌రెడ్డి, ఇప్పకాయల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



బోనాలతో గంగపుత్ర సంఘం సభ్యులు

సిరికొండ: మండల కేంద్రంలోని ఎల్లం చెరువులో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను బుధవారం వైభవంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. వేద మంత్రోచ్ఛరణాల మధ్య గంగమ్మ కల్యాణం జరిపించారు. ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, సర్పంచ్ రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని షిర్డిసాయినగర్(వినాయక్‌నగర్) లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో 16వ వార్షికోత్సవం బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



సమ్మె చేస్తున్న ఐకేపీ వీవోఏ లు

డిచ్‌పల్లి: తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఐకేపీ వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం పదో రోజుకు చేరుకుంది. వివిధ గ్రామాల వీవోఏలు డిచ్‌పల్లి రైల్వే స్టేషన్ ఎదుట టెంటు వేసుకుని సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నెలకు కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. మండల వీవోఏ సంఘం అధ్యక్షురాలు శ్రావణి పాల్గొన్నారు.

డిచ్‌పల్లి సీఐపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు



మాట్లాడుతున్న బీజేపీ నేత దినేష్ కులాచారి

సుభాష్‌నగర్: బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్‌ను దౌర్జన్యంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, డిచ్‌పల్లి సీఐ కృష్ణపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దినేష్ కులాచారి పేర్కొన్నారు. బుధవారం పార్టీ నగర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఇటీవల నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌పై రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కుమారుడు జగన్ సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. కౌంటర్‌గా దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్ సోషల్ మీడియా వేదికగానే స్థానిక ఎమ్మెల్యే, జగన్ గురించి మాట్లాడాడని తెలిపారు. ఇందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్, బీజేపీ నాయకులను అసభ్యంగా తిడుతూ, బెదిరింపులకు గురి చేశారని పేర్కొన్నారు. పోలీసులు బెదిరించిన వారిపై చర్యలు తీసుకోకపోగా, ప్రతాప్‌ను సీఐ కృష్ణ తన సిబ్బందితో ఇంటికి వచ్చి దౌర్జన్యంగా అరెస్ట్ చేసి బెదిరించాడని ఆరోపించారు. తహశీల్దార్ వద్ద బైండోవర్ చేశారని, అంతు చూస్తానని సీఐ అనడాన్ని తీవ్రంగా ఖండించారు. సీఐ కృష్ణపై వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేశారు.

కొమురం భీం విగ్రహావిష్కరణ

బాల్కొండ: ముప్కాల్ మండలం నాగంపేట్‌లో ఆదివాసీ నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొమురం భీం విగ్రహాన్ని బుధవారం నాయక పోడు సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం శంకర్ ఆవిష్కరించారు. కొమురాం భీం పోరాటాలను గురించి ఆయన వివరించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,150	వెండి (కిలో)	77,000
22 క్యారెట్స్	57,303	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	క్యాప్సికం	40	60
బెండకాయ	25	50	గాజరుగడ్డ	20	30
బీరకాయ	35	50	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	20	40	దోసకాయ	15	30
జిర్రినుకాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	35	60	గోబిగడ్డ	15	30
వంకాయ	30	50	గోబిపువ్వు	20	40
పాలకూర	30	50	బీట్‌రూట్	30	50
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	30	50
పుదీనా	30	50			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)
స్క్రీన్-1- -పొన్నియిన్ సెల్వన్ భాగం-2- 1.15 7.25 10.35
స్క్రీన్-2- విరూపాక్ష -1.25 7.30 10.25
కిస్ కా భాయ్- కిసి కీ జాన్(హిందీ)-4.25
స్క్రీన్-3 - ఏజెంట్ -1.30 7.40 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1- ఏజెంట్ -10.40 9.10
పొన్నియిన్ సెల్వన్ భాగం-2 -2.00
కిస్ కా భాయ్ -కిసి కీ జాన్(హిందీ)-6.00
స్క్రీన్-2- ఏజెంట్ - 12.00 3.20 6.40 10.00
స్క్రీన్-3--పొన్నియిన్ సెల్వన్ భాగం-2 -11.20 2.50 6.20 9.50
స్క్రీన్-4- విరూపాక్ష -10.00 1.05 4.10 7.15 10.20

దేవి పొన్నియన్ సెల్వన్ 2
నటరాజ్ కిసి కా భాయ్-కిసి కీ జాన్ (హిందీ)
లలితామహల్ ఏజెంట్
విజయ్ విరూపాక్ష